నమస్తే తెలంగాణ
సిద్దిపేట
I | హైదరాబాద్, బుధవారం 15 మే 2024 | SIDDIPET

స్ట్రాంగ్‌రూంలకు అభ్యర్థుల భవితవ్యం

కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, అధికారులు

- మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఈవీఎంలు నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాల, గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు తరలింపు
- జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఈవీఎంలు పటాన్‌చెరు మండలం రుద్రారం లోని గీతం యూనివర్సిటీకి..
- సీసీ కెమెరాల నిఘా నీడలో స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

నర్సాపూర్, మే 14: పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ముగియడంతో మెదక్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఈవీఎంలను ఎన్నికలు అధికారులు నర్సాపూర్‌లోని రెండు స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్ ఐటీ కళాశాల, గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేసి ఈవీఎంలను భద్రపర్చారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలలో ఐదు మండలాల ఈవీఎంలను బీవీఆర్ఐటీ కళాశాలలో, రెండు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో భద్రపర్చారు. బీవీఆర్ఐటీ కళాశాలలో నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, మెదక్, సిద్దిపేట నియోజకవర్గాలు, గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్డీవో) జగదీశ్వర్‌రెడ్డి వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించాలనుకుంటే అభ్యర్థులకు అనుమతిస్తామని చెప్పారు. స్ట్రాంగ్‌రూమ్‌లకు మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ పుష్పరాజ్ తెలిపారు. ఇందులో 48 మంది సెంట్రల్ ఫోర్స్, 48 మంది స్టేట్ ఫోర్స్, 48 మంది సివిల్ ఫోర్స్‌తో పాటు సీసీ కెమెరాల మధ్య కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు.

గీతం యూనివర్సిటీకి....

పటాన్‌చెరు, మే 14: జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఈవీఎంలు గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు చేరాయి. మంగళవారం ఉదయం వరకు పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీ స్ట్రాంగ్ రూంకు ఈవీఎంలు వచ్చాయి. సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేశ్ స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. వాహనాల్లో తీసుకొచ్చిన ఈవీఎంలను ఎన్నికల సిబ్బంది ఏడు నియోజకవర్గాలకు కేటాయించిన గదుల్లోకి తరలించారు. జుక్కల్, బాన్స్‌వాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాల ఈవీఎంను స్ట్రాంగ్ రూంలకు చేర్చి సీల్ వేశారు. సీసీ కెమెరాల పహారాలో స్ట్రాంగ్‌రూంల ఎదుట సాయుధ బలగాలను ఉంచి గట్టి భద్రతను కల్పించారు. అనంతరం జహీరాబాద్ అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూంల సీజ్‌ను, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతను జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలు పరిశీలించారు. ఈవీఎంలను భద్రపర్చడంలో సమస్యలు ఉన్నాయా అని ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్నీ సజావుగా జరిగాయని అధికారులు తెలపడంతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సంతృప్తి వ్యక్తం చేశారు.

సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం యునివర్సిటీ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేశ్

ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన ప్రజలందరికీ ధన్యవాదాలు

- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మే 14: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మెదక్ లోక్‌సభ పరిధిలో పోలింగ్‌లో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్న ప్రజలందరికీ మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటుతో తమ నిర్ణయాన్ని వెలిబుచ్చే ఈ పవిత్ర కార్యంలో పాల్గొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించిన మెదక్ పార్లమెంటు పరిధిలోని ఓటరు మహాశయులకు, పోలింగ్‌ను ప్రశాంతంగా కొనసాగించిన అధికారులు, పోలీసులందరికీ హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంటు పరిధిలో దాదాపు 50 రోజుల పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ, ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోలింగ్ వరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ధన్యవాదాలు తెలిపారు.

మెదక్‌లో 75.09% పోలింగ్

గతంలో కంటే 3.38శాతం పెరిగిన పోలింగ్

- సోమవారం సాయంత్రం 6 గంటలకే ముగిసిన పోలింగ్
- క్యూలో నిల్చున్న వారికి రాత్రి వరకు ఓటువేసే అవకాశం
- ఏడు నియోజకవర్గాల్లో 18,28,210 మంది ఓటర్లు
- పురుషులు 9,02,110, స్త్రీలు 9,25,891
- పోలైన ఓట్లు 13,72,894
- ఇతరులు 209 మంది... ఓటేసింది 65 మంది

మెదక్, మే 14(నమస్తే తెలంగాణ): మెదక్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సోమవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. అయితే సాయంత్రం 5 గంటల వరకు 71.33శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత క్యూలో ఉన్నవారికి ఓటుహక్కును కల్పించారు. దీంతో పోలింగ్ శాతాన్ని మంగళవారం మధ్యాహ్నం అధికారులు విడుదల చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 75.09శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 18,28,210 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 9,02,110 మంది కాగా, స్త్రీలు 9,25,891 మంది ఉన్నారు. ఇతరులు 209 మంది ఉన్నారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 2,124 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని నర్సాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 84.25 శాతం ఓట్లు పోల్ కాగా, అత్యల్పంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 63.01శాతం ఓట్లు పోలయ్యాయి.

3.38 శాతం పెరిగిన పోలింగ్..

2019 పార్లమెంట్ ఎన్నికల్లో 71.71 శాతం పోలింగ్ నమోదైంది. పార్లమెంట్ పరిధిలోని అత్యధికంగా నర్సాపూర్ నియోజకవర్గంలో 77.75 శాతం ఓట్లు పోలయ్యాయి. అత్యల్పంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 65.13 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 71.71 శాతం పోలింగ్ నమోదైంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 75.09 శాతం పోలింగ్ నమోదు కాగా, నర్సాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 84.25 శాతం ఓట్లు పోల్ కాగా, అత్యల్పంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 63.01 శాతం ఓట్లు పోలయ్యాయి. దీంతో గతంలో కంటే 3.38 శాతం పోలింగ్ పెరిగింది.

బీవీఆర్ఐటీ కళాశాలలోని స్ట్రాంగ్‌రూంలో ఈవీఎంలు భద్రం...

సోమవారం సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియడంతో అర్ధరాత్రి వరకు ఈవీఎంలను మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలకు తరలించారు. మంగళవారం పటిష్ట భద్రత నడుమ ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపర్చుటకు సీల్ వేశారు. అనంతరం సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్మోటి, జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ సమక్షంలో సంబంధిత నియోజకవర్గాల ఏఆర్వోలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, మైక్రో అబ్జర్వర్లు స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాల మధ్య కేంద్ర ప్రభుత్వ సాయుధ దళాల పహారాలో స్ట్రాంగ్ రూంలు ఉండనున్నాయి. గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట నియోజకవర్గాల ఈవీఎంలను బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో, సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల ఈవీఎంలను ప్రభుత్వ గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో భద్రపర్చారు.

జూన్ 4న లెక్కింపు...

మెదక్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారంతో పూర్తయింది. ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు నిక్షిప్తం చేసి ఉంచారు. అయితే ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపట్టనున్నారు. అంటే 20 రోజుల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేయనున్నారు. ఈవీఎంలలో ఓట్ల లెక్కింపుతో పాటు పోస్టల్ బ్యాలెట్లను రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో భద్రపర్చారు.

లోక్ సభ నియోజకవర్గాల వారీగా పోలింగ్‌శాతం (2019)

అసెంబ్లీ సెగ్మెంట్	ఓటర్లు				పోలింగ్ శాతం				
	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	శాతం
సిద్దిపేట	107992	109690	11	217693	73992	74325	5	148322	68.13
మెదక్	98233	106609	1	204843	72315	76917	0	149232	72.85
నర్సాపూర్	104149	107443	5	211597	83042	81478	0	164520	77.75
సంగారెడ్డి	109240	108827	4	218071	79311	73533	0	152844	72.60
పటాన్‌చెరు	156829	146386	17	303232	103889	93601	5	197495	65.13
దుబ్బాక	97395	100514	0	197909	71993	724177	0	146170	73.86
గజ్వేల్	124998	124601	3	249602	97405	93502	0	190907	76.48
మొత్తం	798836	804070	41	1602947	581947	567533	10	1149490	71.71

లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం (2024)

అసెంబ్లీ సెగ్మెంట్	ఓటర్లు				పోలింగ్ శాతం				
	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	శాతం
సిద్దిపేట	1,16,436	1,21,084	71	2,37,591	87030	87912	27	1,74,969	73.64
మెదక్	1,03,918	1,14,813	4	2,18,735	85057	90351	1	1,75,409	80.19
నర్సాపూర్	1,10,184	1,16,898	6	2,27,088	95185	96128	2	1,91,315	84.25
సంగారెడ్డి	1,23,171	1,26,576	37	2,49,775	91069	88723	9	1,79,801	71.99
పటాన్‌చెరు	2,13,017	2,00,880	86	4,13,983	135848	124969	24	2,60,841	63.01
దుబ్బాక	97,198	1,02, 927	0	2,00,125	81,426	83,526	0	1,64,952	82.42
గజ్వేల్	1,38,186	1,42,722	5	2,80,913	1,13,239	1,12,366	2	2,25,607	80.31
మొత్తం	9,02,110	9,25,891	209	18,28,210	688854	683975	65	13,72,894	75.09

నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్మోటి, ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్

4.93శాతం పెరిగిన పోలింగ్

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 74.63 శాతం పోలింగ్ నమోదు

- ఏడు నియోజకవర్గాల్లో 16,41,410 మంది ఓటర్లు
- పోలైన ఓట్లు 12,25,049
- 6,16,936 మంది మహిళలు, 6,08,097 మంది పురుషులు ఓటేశారు..
- ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అత్యధికంగా 77.54 శాతం పోలింగ్
- 2019లో 69.70 శాతం పోలింగ్
- 2024లో 73.63 శాతం
- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యునివర్సిటీలోని స్ట్రాంగ్ రూంకు చేరిన ఈవీఎంలు

సంగారెడ్డి, మే 14(నమస్తే తెలంగాణ): జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 74.63 శాతం పోలింగ్ నమోదైంది. సోమవారం జహీరాబాద్ పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో 12,25,049 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా ఓటు వేశారు. జహీరాబాద్ పార్లమెంట్‌లో మొత్తం 16,41,410 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 12,25,049 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 6,08,098 మంది పురుషులు, 616,936 మంది మహిళలు ఓటు వేశారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువగా పోలింగ్ శాతం నమోదైంది. 2019 ఎన్నికల్లో 69.70శాతం పోలింగ్ నమోదు కాగా తాజా ఎన్నికల్లో 74.63 శాతం పోలింగ్ నమోదైంది. పెరిగిన ఓటింగ్ శాతంతో ఏ పార్టీకి లాభం జరుగుతుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతుంది. ఓటింగ్ వివరాలు బయటకు రావటంతో ఎంపీ అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీలు ఓటింగ్ సరళిని విశ్లేషించే పనిలో పడ్డాయి. నియోజకవర్గాలు, మండలాల వారీగా ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ తమకు అనుకూలంగా ఎక్కడ ఓటింగ్ జరిగిందని ఎంపీ అభ్యర్థులు విశ్లేషించుకుంటున్నారు.

అత్యధికంగా ఎల్లారెడ్డిలో 77.54 శాతం

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఎల్లారెడ్డిలో 77.54 శాతం ఓటింగ్ నమోదైంది. జహీరాబాద్ నియోజవర్గంలోని జహీరాబాద్, అందోలు, నారాయణఖేడ్, జుక్కల్, బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని 1973 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం రాత్రి 7 గంటల వరకు పోలింగ్ జరిగింది. గత ఎన్నికలతో పోలిస్తే అన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు ఎక్కవ సంఖ్యలో ఓటు వేశారు. జుక్కల్ నియోజకవర్గంలో 1,53,855 మంది ఓటర్లు ఓటు వేయగా 75.83 శాతం పోలింగ్ నమోదైంది. బాన్సువాడలో 1,51,516 మంది ఓటు వేయగా 76.58 శాతం పోలింగ్ జరిగింది. ఎల్లారెడ్డిలో 1,72,928 మంది ఓటు వేశారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోనే అత్యధికంగా ఎల్లారెడ్డిలో 77.54 శాతం ఓటింగ్ జరిగింది. కామారెడ్డిలో 1,82,325 మంది ఓటు వేయగా 72.71 శాతం ఓటింగ్ నమోదైంది.



నారాయణఖేడ్‌లో 1,72,508 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. నారాయణఖేడ్‌లో 76.27 శాతం ఓటింగ్ జరిగింది. అందోలు నియోజకవర్గంలో 1,91,320 మంది ఓటు వేయగా 76.27 శాతం ఓటింగ్ నమోదైంది. జహీరాబాద్ పార్లమెంట్‌లో అత్యధికంగా ఓటర్లు ఉన్న జహీరాబాద్ అసెంబ్లీలో 2,00,597 మంది ఓటర్లు ఓటు వేయగా 72.80 శాతం ఓటింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే తాజా ఎన్నికల్లో పోలింగ్ శాతం 4.93 శాతం పెరిగింది. జహీరాబాద్ పార్లమెంట్‌లో 2014లో 77.28 శాతం పోలింగ్ నమోదైంది. 10,94,806 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019లో 69.70 శాతం పోలింగ్ నమోదైంది. 10,44,504 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పెరిగిన ఓటింగ్ శాతంతో ఎవరికి లాభం

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది. దీంతో పెరిగిన ఓటింగ్ శాతం ఏ రాజకీయ పార్టీకి అనుకూలిస్తుందన్న చర్చ పార్లమెంట్ పరిధిలో జోరుగా సాగుతున్నది. ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోలింగ్ సరళిని విశ్లేషించుకుంటున్నాయి. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలు, మండలాల వారీగా ఓటింగ్‌ను విశ్లేషించుకున్న ప్రధాన రాజకీయ పార్టీల ఎంపీ అభ్యర్థులు ఎవరికి వారే ఓటరు తీర్పు తమకు అనుకూలంగా ఉందని చెబుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలు తమకు కలిసి వచ్చాయని, మహిళలు, రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు తమకు అనుకూలంగా ఓటు వేశారని, పెరిగిన ఓటింగ్ శాతం తమకు కలిసివస్తుందని బీఆర్ఎస్ చెబుతుంది. మహిళలు ఎక్కువ సంఖ్యలో ఓటింగ్ పాల్గొనటం తమను గెలుపు వైపు నడిపిస్తుందని కాంగ్రెస్ నమ్మకంగా ఉంది. మోదీ ఛరిష్మా, ఆయోధ్య రాముడి సెంటిమెంట్ పని చేసిందని ఓటర్లు ఎక్కువగా పోలింగ్‌లో పాల్గొని బీజేపీకి ఓటువేశారని దీంతో ఓటరు తీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే ఓటరు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలు ముగిసిన అనంతరం ఈవీఎంలను సంగారెడ్డి జిల్లా గీతం యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్‌లకు అధికారులు చేర్చారు. ఓటరు తీర్పు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉంది. వచ్చేనెల 4న ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఓటరు తీర్పు ఎలా ఉందోనన్న ఉత్కంఠ కొనసాగనున్నది.

సంవత్సరం	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
2024	12,25,049	74.63
2019	10,44,504	69.70
2014	10,94,806	77.28
2009	10,17,290	74.67

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ వివరాలు

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పురుషులు	మహిళలు	ఇతరులు	పోలింగ్ శాతం
జుక్కల్	202887	153855	77140	76715	0	75.83
బాన్సువాడ	196826	151516	72850	78660	6	76.98
ఎల్లారెడ్డి	223027	172928	82590	90337	1	77.54
కామారెడ్డి	255007	182325	86121	96198	6	71.50
నారాయణఖేడ్	237241	172508	88921	83584	3	72.71
అందోలు	250860	191320	96859	94461	0	76.27
జహీరాబాద్	275562	200597	103616	96981	0	72.80
మొత్తం	16,41,410	1,225,049	6,08,097	6,16,936	16	74.63

జహీరాబాద్ పార్లమెంట్‌లో గంటల వారీగా నమోదైన పోలింగ్ శాతం

అసెంబ్లీ	9గంటలు	11గంటలు	1గంటలకు	3గంటలకు	5గంటలకు	6గంటలకు
జుక్కల్	12.58	33.62	53.62	65.84	72.91	75.83
బాన్సువాడ	15.71	35.05	53.59	65.80	73.99	76.98
ఎల్లారెడ్డి	14.17	34.23	54.20	67.25	74.74	77.54
కామారెడ్డి	12.49	29.79	47.46	60.27	67.79	71.50
నారాయణఖేడ్	12.71	31.67	51.55	64.02	70.83	72.71
అందోలు	11.48	30.48	49.14	64.94	73.69	76.27
జహీరాబాద్	11.84	29.51	47.42	61.05	70.54	72.80

ఓవరాల్‌గా 74.63 శాతం పోలింగ్ నమోదు